

ఎమ్మెల్యే ముఠా గోపాల్, జైసింహకు పుష్పాభిషేకం చేసిన వై. శ్రీనివాస్‌రావు, రహీం, శంకర్‌గౌడ్ తదితరులు

ఎమ్మెల్యేకు పుష్పాభిషేకం

ముషీరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విజయదశమిని పురస్కరించుకొని బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వైశ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్‌ఎస్ నాయకుడు ముఠా జైసింహకు ఆదివారం పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలే పార్టీకి బలమని ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ శ్రేణులు అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, మైనార్టీ కమిటీ రాష్ట్ర నాయకుడు రహీం, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్‌గౌడ్, నాయకులు దస్తగిరి, సాయి, సునీల్, కళ్యాణ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కార్పొరేటర్ పావని వినయ్‌కుమార్

పారిశుధ్య కార్మికుల సేవలు విలువైనవి

చిక్కడపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సేవలు విలువైనవని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ అన్నారు. దసరా సందర్భంగా ఆదివారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో పారిశుధ్య కార్మికులు, ఎస్‌ఎఫ్‌ఏలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యకరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు రత్నసాయిచంద్, బీజేపీ నేతలు శ్రీకాంత్, ఉమేష్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, ప్రకాష్‌యాదవ్, ఆనంద్‌రావు, అరుణ్‌కుమార్, జ్ఞానేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



సామూహిక కుంకుమార్చనలో మహిళలు

మహంకాళి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

ముషీరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): మహంకాళి దేవాలయంలో ఆదివారం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన అర్చకులు వై.చంద్రమౌళి, ఆలయ కమిటీ ఛైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, ఆలయ ఈవో మహేందర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పద్యనాటకోత్సవాలు

చిక్కడపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): ఆరాధన సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి మూడురోజులపాటు పద్యనాటకోత్సవాలను త్యాగరాయ గాన సభలో నిర్వహిస్తున్నామని ఆ సంస్థ కార్యదర్శి లోకం కృష్ణయ్య తెలిపారు. త్యాగరాయగానసభలో మొదటి రోజు మయసభ ఘట్టం, 15న చింతామణి, భవానీ శంకరుల ప్రణయ సన్నివేశం, 16న యుద్ధం-తథ్యం (పౌరాణిక పద్య నాటకం) ప్రదర్శన ఉంటుందని వివరించారు.

రతన్ టాటాకు నివాళి



ప్రముఖ పారిశ్రామికవేత్త, రతన్ టాటా సంతాప సభ బాగ్‌లింగంపల్లిలోని వివేకానంద కేంద్రం కన్యాకుమారి భవనంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా రతన్ టాటా చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్.హరినాథ్‌రెడ్డి, నాయకులు భూదాన్ సాగర్‌రెడ్డి, జి.మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసారంగాచారి, రామలింగేశ్వరరావు, ప్రొఫెసర్ పి.వెంకటేశ్వరరావు, నాగభూషణం తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

- నల్లకుంట, ఆంధ్రజ్యోతి



శివాలయం చౌరస్తా వద్ద కాషాయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రెబ్బ రామారావు, సంగిశెట్టి రాజ్‌కుమార్, శ్రీధర్‌చారి

శివాలయం చౌరస్తాలో కాషాయ జెండా ఆవిష్కరణ

ముషీరాబాద్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా ముషీరాబాద్ డివిజన్ శివాలయం చౌరస్తాలో కాషాయ జెండాను శనివారం ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమాల్‌పురి నందు, బీజేపీ సీనియర్ నాయకులు రెబ్బరామారావు, సంగిశెట్టి రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు శివముదిరాజ్, గౌరీశంకర ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీధర్‌చారి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం దసరా పండగ రోజు కాషాయ జెండాను ఆవిష్కరించి ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక భావనను పెంపొందిస్తున్నామని తెలిపారు. కార్యకరమంలో మహంకాళి దేవాలయ కమిటీ ఛైర్మన్ ఎయిర్‌టెల్ రాజు, బీఆర్‌ఎస్ నాయకులు వంగాల నర్సింగ్‌రావు, శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షుడు లింగంగుప్తా తదితరులు పాల్గొన్నారు.



కర్ణాటక సాహిత్య మందిరంలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి



జైస్వాల్‌గార్డెన్‌కాలనీలోని మైసమ్మదేవాలయం వద్ద జమ్మిచెట్టుకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

భారతీయ సంస్కృతికి ప్రతీక దసరా వేడుకలు

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

బర్కత్‌పుర, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మికతకు దసరా వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. విజయదశమి వేడుకలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. బర్కత్‌పురలోని కర్ణాటక సాహిత్య మందిరంలో జరిగిన దసరా వేడుకల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. మైసూర్‌లో జరిగే వేడుకలకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. కార్యక్రమంలో కర్ణాటక సాహిత్య మందిర్ అధ్యక్షుడు సురేందర్ కత్కారి, కార్యదర్శి నర్సింహమూర్తి, బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్. గౌతమ్‌రావు, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు సుభాష్ పటేల్, కృష్ణకుమార్, క్షీర్‌సాగర, రమేష్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మిచెట్టుకు పూజలు

గోల్నాక, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): జైస్వాల్‌గార్డెన్‌కాలనీలో మైసమ్మ దేవాలయం వద్ద దసరా పండుగ సందర్భంగా జమ్మిచెట్టుకు గంగు సత్యం, గోపి పంతులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జైస్వాల్ గార్డెన్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.. జమ్మిచెట్టు విజయానికి ప్రతీక అని, దసరా రోజున జమ్మిచెట్టును పూజించడం ఆచారం అని, జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం అనాదిగా తెలంగాణలో ఆనవాయితీగా వస్తోందన్నారు. కార్యక్రమంలో మైసమ్మ దేవాలయం కమిటీ అధ్యక్షుడు



భవానీ శంకర ఆలయంలో జమ్మిపూజలో పాల్గొన్న దేవాదాయశాఖ ఈవో జ్యోతి తదితరులు

ఎన్.రమేష్‌గౌడ్, ఛైర్మన్ ప్రసన్నాంజనేయులు, ప్రధానకార్యదర్శి సి.యాదవరెడ్డి, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మన్ ఎ.రామాగౌడ్, ప్రధానకార్యదర్శి బి.మధుసూదనాచారి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

భవానీశంకర ఆలయంలో..

ముషీరాబాద్, అక్టోబర్ 13 (ఆంధ్రజ్యోతి): భోలక్‌పూర్ డివిజన్ దేవునితోటలోని ప్రసిద్ధిగాంచిన భవానీశంకర దేవాలయంలో శనివారం జమ్మిచెట్టుకు పూజ నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో జ్యోతి ఆలయ కమిటీ ఛైర్మన్ ఆర్ శ్రీనివాస్, ఆలయ సిబ్బంది సురేష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రావణ దహనం

చిక్కడపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): విజయదశమి రోజు శనివారం సాయంత్రం వేంకటేశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు సేవల కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు శ్రీనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



చిక్కడపల్లి వేంకటేశ్వరాలయంలో పల్లకిసేవ నిర్వహిస్తున్న ఆలయ సిబ్బంది, అర్చకులు, భక్తులు



అంబర్‌పేట మున్సిపల్ గ్రౌండ్‌లో జరిగిన రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు



బాగ్‌అంబర్‌పేటలో శక్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎం.మధుసూదన్‌యాదవ్ తదితరులు



దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కనకాల కట్టమైసమ్మను దర్శించుకుని పూజలు చేసిన రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ దంపతులు



బతుకమ్మకుంటలో మైసమ్మ దేవాలయంలో విజయదశమి పూజలో పాల్గొన్న బాగ్‌అంబర్‌పేట కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి దంపతులు, ఆలయ కమిటీ ఛైర్మన్ కోట్ల శివకుమార్ తదితరులు



రాంనగర్ బాకారంలో రావణాసురుడి దహన కార్యక్రమంలో ధర్మాచరణ సమితి అధ్యక్షుడు పాశం అనిల్‌కుమార్ తదితరులు



ముషీరాబాద్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు

శుభాకాంక్షలు



ఎంపీ డాక్టర్ లక్ష్మణ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు అక్లక్ హుస్సేన్ తదితరులు

- ముషీరాబాద్, ఆంధ్రజ్యోతి



టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్న సీడబ్ల్యూసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు తదితరులు

- రాంనగర్, ఆంధ్రజ్యోతి



శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన మధుసూదనాచారిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తున్న బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఎం.నాగేష్ ముదిరాజ్ తదితరులు

- రాంనగర్, ఆంధ్రజ్యోతి

సైబర్ నేరాలపై సీ-డాక్ ప్రత్యేక వెబ్ పోస్టర్

కొత్తపేట, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కమ్యూనికేషన్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగం వారి సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డాక్) హైదరాబాద్ శాఖ ఇన్‌ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ (ఐఎస్‌ఈఏ) నిపుణులు సైబర్ నేరాలపై రూపొందించిన మహిషాసురమర్ధిని సూచనల పోస్టర్‌ను విడుదల చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కోసం సీ-డాక్ తక్కువ నిడివి వీడియోలతో పాటు, పోస్టర్లనూ ప్రతిరోజూ విడుదల చేస్తోంది.

ఈ నేపథ్యంలో సీ-డాక్ సీనియర్ డైరెక్టర్ సీహెచ్‌ఏఎస్ మూర్తి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. అందరికీ సులభంగా అర్థమయ్యేలా పోస్టర్లు రూపొందించి అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు వెబ్ పోస్టర్లను విడుదల చేయడంతో నెటిజన్లు సీ-డాక్, ఐఎస్‌ఈఏలను అభినందిస్తున్నారు.



హిమబిందుకు పురస్కారాన్ని బహూకరిస్తున్న అతిథులు

ప్రతిభకు గుర్తింపు పురస్కారాలు

చిక్కడపల్లి, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): పురస్కారాలను ప్రతిభకు గుర్తింపుగా ఇస్తారని ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డా. సముద్రాల వేణుగోపాలచారి అన్నారు. రసమయి ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం త్యాగరాయగానసభలో రఘుపతి వెంకయ్య అవార్డుగ్రహీత డా. సాలూరి రాజేశ్వరరావు 102వ జయంతి నిర్వహించారు. నాలుగు దశాబ్దాలకు పైగా సంగీత రంగంలో విశేషమైన కృషి చేస్తున్న స్వరకర్తలకు, గాయనీగాయకులకు సాలూరి సంగీత పురస్కారాలను ప్రదానం చేశారు. కొప్పుల ప్రవీణ్, చింతలపాటి మూర్తి, శీలం రమణ, సౌమ్య వారణాసి, హిమబిందుకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, సాహితీవేత్త డా. ఓలేటి పార్వతీశం, నిర్వాహకులు ఎంకే రాము, ఎంకేఆర్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌లో సిద్ధమవుతున్న స్లీప్ ల్యాబ్

నిద్రలేమి, గురక, ఇతర శ్వాసకోశ, స్లీప్ అప్నియా నిర్ధారణ

● బాధితులకు 24 గంటలపాటు పరీక్షలు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌లో అబ్‌స్ట్రక్టివ్ స్లీప్ ల్యాబ్ సిద్ధమవుతోంది. శ్వాసకోశ సంబంధిత సమస్యలను గుర్తించి చికిత్సలు అందించేందుకు ఈ ల్యాబ్‌ను రోగులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ఓ రోగి సహాయకుడు ఇచ్చిన విరాళాలతో ఈ ల్యాబ్‌ను మరింత ఆధునికీకరించి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేశారు. ల్యాబ్‌లో బాధితులకు పరీక్షలు చేయడానికి అవసరమైన బ్రాంకోస్కోపీ, సీపాప్ తదితర పరికరాలను కొనుగోలు చేశారు. నిద్రలేమి, గురక, ఇతర శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి నిమ్స్ స్లీప్ ల్యాబ్‌లో పరీక్షలు చేయనున్నారు.

స్లీప్ అప్నియాను టైప్1, 2, 3గా విభజించి..

గురక సమస్యను నిర్ధారించడానికి ఆస్పత్రిలో 24 గంటలు ఉండాల్సి వస్తుంది. రోగికి 24 గంటల పాటు స్లీప్ ల్యాబ్‌లో నిద్రలో అతడి అవయవాల పనితీరు, గుండె స్పందనలు, ఊపిరితిత్తులు, మెదడు కార్యకలాపాలు, శ్వాస విధానాలు, చేయి, కాలు కదలికలు, రక్తంలో ఆక్సిజన్ స్థాయిలను నిర్ధారిస్తారని నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీరప్ప తెలిపారు. ఈ పరీక్షలను పాలిసోమ్నోగ్రఫిగా వ్యవహరిస్తామన్నారు. సమస్య తీవ్రత ఆధారంగా స్లీప్ అప్నియా టైప్ 1, 2, 3గా విభజించి విశ్లేషిస్తారని చెప్పారు. నిద్రపోతున్న సమయంలో గంటలో 5 నుంచి 20 సార్లు శ్వాస ఆగిపోతే దాన్ని మైల్డ్ గ్రేడ్‌గా భావిస్తామని, అలాగే గంటకు 20 నుంచి 40 సార్లు ఆగిపోతే దాన్ని మోడరేట్ గ్రేడ్‌గా లెక్కిస్తామని, తరువాత గంటకు 40 నుంచి 60 సార్లు అంతకన్నా ఎక్కువసార్లు ఆగిపోతే దాన్ని సీవియర్ గ్రేడ్ స్లీప్ అప్నియాగా పరిగణించి పరిస్థితిని తీవ్రంగా భావిస్తామని వైద్యులు వివరించారు.



పదిమందిలో ముగ్గురికి..

శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆస్పత్రికి వచ్చే ప్రతి పదిమందిలో ముగ్గురు తప్పనిసరిగా స్లీప్ అప్నీయా బాధితులుంటున్నారని వైద్యులు తెలిపారు. పిల్లలు, పెద్దలు అధిక బరువు సమస్యను ఎదుర్కొంటున్నారని ఇది స్లీప్ అప్నియాకు దారితీస్తుందన్నారు. గురక సమయంలో కొన్ని క్షణాలు శ్వాస ఆగిపోతుందని, ఈ సమయంలో ఆక్సిజన్ అందకపోడం, గుండెస్పందనలో తేడాలు రావడం, బీపీ పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. స్లీప్ అప్నియా పరీక్ష ద్వారా నిర్ధారణ జరిగిన తర్వాత ఏమైనా లోపాలు ఉంటే వాటికి దశల వారీగా చికిత్సలు అందిస్తారు. పరీక్ష ఫలితాల ఆధారంగా రోగికి అవసరమైన చికిత్సలు, వైద్య సలహాలు, అందిస్తామని తెలిపారు. శ్వాసనాళాల్లో అడ్డంకులు ఉంటే శస్త్రచికిత్సతో తొలగించడం, మరికొందరిలో జీవనశైలిలో మార్పులకు సంబంధించి సూచనలు సలహాలు అందిస్తామని వైద్యులు తెలిపారు.

షిరిడీ సాయిబాబా సమాధి ఉత్సవాలు ప్రారంభం

రాంనగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): షిరిడీ సాయిబాబా మహాసమాధి ఉత్సవాలు శ్రీసాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కవాడిగూడ తాళ్లబస్తీలో శనివారం రాత్రి ప్రారంభమయ్యాయి. ఈ నెల 20వ తేదీ వరకు కొనసాగుతాయని నిర్వాహకుడు ఆర్. మహేష్ తెలిపారు. ప్రతీరోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.



పూజలు నిర్వహించిన ఆర్.మహేష్, శివ, భాస్కర్, రమేష్‌యాదవ్ తదితరులు



అమ్మవారి ఊరేగింపులో ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు

ఘనంగా మహంకాళి ఊరేగింపు

రాంనగర్, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం దసరా పండగను పురస్కరించుకుని అంబర్‌పేట మహంకాళి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, మునిసిపల్ గ్రౌండ్‌లో అమ్మవారి ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో రావణాసురుడి 25 అడుగుల పది తలల దహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కావ్యా కిషన్‌రెడ్డి, గౌరవ అతిథులుగా కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, వై.అమృత, కన్నె ఉమాదేవి, మాజీ కార్పొరేటర్లు కె.పద్మావతిడీపీరెడ్డి, పుల్లా నారాయణస్వామి, బి.వెంకటరెడ్డి, వనం రమేష్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షుడు సి.రోహిణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఉస్మానియా ఆస్పత్రి స్వీపర్ మృతి

బర్కత్‌పుర, అక్టోబరు 13 (ఆంధ్రజ్యోతి): రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటలో నివసిస్తున్న రాములు(65) ఉస్మానియా ఆస్పత్రిలో స్వీపర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో మలక్‌పేట - డబీర్‌పుర రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.